

జోనల్ డిప్యూటీ సిటీ ప్లానర్ గణపతికి వినతిపత్రం అందజేస్తున్న వినోద్‌కుమార్ గౌడ్ తదితరులు

కేపీహెచ్‌బీ సర్వీసు రోడ్డులో ఆక్రమణలు తొలగించండి

● బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో అక్రమ వ్యాపారాల వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వీధి దీపాలు, పార్కులు, డ్రైనేజీ, ట్రాఫిక్, రోడ్లు గురించి డిప్యూటీ సిటీ ప్లానర్ గణపతికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే రెండు సార్లు కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. సర్వీస్ రోడ్డులో అక్రమ వ్యాపారాలు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టల్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో దీక్షకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, శివ చారి, వెంకటరమణ, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, సంతోష్, మధు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 16 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 16 ఫిర్యాదులు అందాయి. సంబంధిత శాఖల జోనల్ అధికారులతో కలిసి జెడ్సీ సమావేశమై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్ చేయడంతో పాటు ఎప్పటికప్పుడు వాటి స్టేటస్‌ను ఫిర్యాదు దారులు తెలుసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. టౌన్‌ప్లానింగ్-8, ఇంజనీరింగ్-5, రెవెన్యూ, యూబీడీ, హెల్త్ విభాగాలకు ఒక్కొక్క ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

ఉచిత గుండె వైద్యశిబిరం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డులోని రెమెడీ హాస్పిటల్‌లో సోమవారం ఉచిత గుండె శిబిరం ప్రారంభించినట్లు డా.శ్రీధర్‌రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 వరకు రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్డియాలజీ ఫ్రీ కన్సల్టేషన్‌తో పాటు డాక్టర్ ప్రిష్కప్షన్ ఇన్వెస్టిగేషన్స్‌పై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. రెమెడీ- కిమ్స్ సన్‌షైన్ కార్డియాక్ టీం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 99122-22042 నంబర్‌లో సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

ఫతేనగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఆల్విన్ సొసైటీలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. తత్వసిద్ధాంత సంఘం పర్యవేక్షణలో సంఘం సభ్యులు, స్థానిక నాయకులు శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణుడి విగ్రహ ఊరేగింపులో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సతీసమేతంగా పాల్గొని స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని అందంగా అలంకరించిన రథంలో ఫతేనగర్ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో రైతుల సిద్ధాంత ప్రచారకర్తలు రవీంద్రనాథ్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్, భాగయ్య, చెన్నయ్య, పెద్దసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



కృష్ణుడి విగ్రహ ఊరేగింపులో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ దంపతులు

కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పరామర్శ

బాలానగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌కు చెందిన సీనియర్ ఉద్యమ నాయకుడు ఎంఎస్ కుమార్‌ను స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. అనారోగ్యం బారినపడిన విషయం తన అనుచరుల ద్వారా తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులతో కలిసి కుమార్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎలాంటి సహాయం కావలసి వచ్చిన ఫోన్ చేయాలని కుటుంబసభ్యులకు సూచించారు.



సీనియర్ ఉద్యమ నాయకుడు ఎంఎస్ కుమార్‌ను పరామర్శిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి





కూకట్‌పల్లిలో కూల్చివేతలు

● నాలాపై ఉన్న రెండు షట్టర్ల తొలగింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ఏవీబీపురంలో నాలా ఆక్రమణలను సోమవారం హైడ్రా తొలగించింది. పరికి చెరువు నుంచి కూకట్‌పల్లిలో నాలా వరకు ఉన్న వరద నీటి కాలువ వెడల్పు 10 మీటర్లు కాగా.. మూడు మీటర్లకుపైగా కబ్జాకు గురైంది. దీన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి రెండు షట్టర్లు వేశారు. ఆక్రమణతో వరద ముంచెత్తుతోందని సాయిబాబా, హెచ్‌ఏఎల్ కాలనీలు, మైత్రినగర్ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన యంత్రాంగం ఆక్రమణలు తొలగించింది.



కూకట్‌పల్లి: పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, మాజీకార్పొరేటర్ రంగారావు



పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు తదితరులు



మూసాపేట: జనతానగర్‌లో పాపయ్యగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొడిచెర్ల మహేందర్

సమానత్వం కోసం పోరాడిన పాపన్నగౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకుని కూకట్‌పల్లి తూర్పు కమాన్ వద్ద గల పాపయ్యగౌడ్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీకార్పొరేరట్ మాధవరం రంగారావుతో పాటు గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో....

మూసాపేటలోని జనతానగర్‌లో సర్వాయ్‌పాపయ్యగౌడ్ జయంతి వేడుకలు గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ హిందు సమాజాన్ని జాగృతం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. చత్రపతి శివాజీ ఆశయాలు అందిపుచ్చుకున్న పాపన్న గౌడ్ మొగల్ సేనాలపై వీరోచితంగా పోరాడి వారికి బుద్ధి చెప్పారన్నారు. వారి ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు మలేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు పెంటయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

● కూకట్‌పల్లిలోని సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకుని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేశ్, నాగరాజు, బాల్‌రాజ్, వినయ్, ప్రభాకర్, స్వరూపగౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్ : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని నేతలు అన్నారు. బాలానగర్ హనుమాన్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన ఆయన జయంతి వేడుకలకు టీపీసీసీ సెల్ జనరల్ సెక్రటరీ కూనరవీందర్‌గౌడ్, బాలానగర్ గౌడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శివకుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పులి శ్రీకాంత్‌గౌడ్ హాజరయ్యారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యాదగిరిగౌడ్, పుష్పారెడ్డి, బీరగోని సదానందగౌడ్, నరేందర్‌గౌడ్, సుజాతగౌడ్, దండు రవీందర్‌చంద్రగౌడ్, రాముగౌడ్, సమంతగౌడ్, టింకూగౌడ్, ఎర్వుల మహేందర్, మధు, మహేశ్వర లింగంగౌడ్, మహంకాళి శంకర్, గిరి, భాస్కర్, బాలేష్‌గౌడ్, సాయిగౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్ సమతానగర్‌లో...

ఫతేనగర్ డివిజన్ సమతానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న యాదవ్‌గౌడ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఓబీసీ మోర్చా కో కన్వీనర్ గండోళ్ల సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ ఫతేనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శశికిరణ్‌గౌడ్, బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షుడు జల్లి రవికాంత్, బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొని పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



బాలానగర్ : పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఫతేనగర్: పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సంతోష్‌గౌడ్, డివిజన్ నాయకులు

సమన్వయంతో పనిచేద్దాం

● జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్

● గణేశ్ ఉత్సవాలపై సమన్వయ సమావేశం



సమావేశంలో జెడ్సీ, డీసీపీ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : సమన్వయంతో పనిచేద్దాం.. సమస్యలు లేకుండా చూద్దామని జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి ఎస్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో గణేశ్ ఉత్సవాలపై సమన్వయ కమిటీ సమావేశాన్ని అన్ని శాఖల అధికారులతో కలిసి ఆయన నిర్వహించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవడంతో పాటు ప్రతీ గణపయ్య విగ్రహం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ వద్ద నిమజ్జనాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిపార్ట్‌మెంట్ ఏదైనా సరే విధుల్లో నిర్లక్ష్యం చూపకుండా ఉత్సవాలు ముగిసే వరకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ఏ రోజు ఎన్నెన్ని విగ్రహాలు నిమజ్జనానికి వస్తున్నాయో ముందే కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. అగ్నిమాపక, జలండలి, ఇంజనీరింగ్, పారిశుధ్యం, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి విధుల్లో ఉండే అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచుతామని జెడ్సీ, డీసీపీ తెలిపారు. కూకట్‌పల్లి, మూసాపేట్ జంట సర్కిళ్ల పరిధిలోని చెరువులను నిమజ్జనాలకు రెడీ చేస్తున్నామని తెలిపారు. ప్రతీ చెరువు వద్ద 24/7 కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో తలెత్తిన సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మండపాల నిర్వాహకుల విషయంలో పోలీస్‌లు జాబితా తెప్పించుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేసుకుంటే పోలీస్ సహకారం ఉంటుందన్నారు. నిబంధనలు అతిక్రమించినా, రోడ్లు బ్లాక్ చేసినా చర్యలు తప్పవన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్నీ విభాగాల సహకారం అవసరం ఉందని దిశానిర్దేశం చేశారు. నిమజ్జనాల నాటికి రోడ్డుకు అడ్డగా ఉండే చెట్ల కొమ్మలు తొలగిస్తామన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, ఇస్లావత్ సేవ, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి, ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు పాల్గొన్నారు.



హాజరైన వివిధ శాఖల అధికారులు, మండపాల నిర్వాహకులు

హెచ్‌ఏఎల్ కార్మిక యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

బాలానగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధిలో ఉన్న హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) గుర్తింపు పొందిన కార్మిక యూనియన్ అధ్యక్షుడు, ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ కే. వెంకటాద్రిని కార్మిక నాయకులు సోమవారం సన్మానించారు. హెచ్‌ఏఎల్ యూనియన్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. బెంగళూర్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో హైదరాబాద్ డివిజన్ నుంచి పాల్గొని 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మంత్లీ ఇన్‌సెంటివ్, క్యూపీపీ వార్షిక ఇన్సెంటీవ్ తదితర అంశాలపై యాజమాన్యంతో చర్చించి ఒప్పించినందుకు గాను కార్మికులు శాలువా పూలమాలలతో సత్కరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు గణేష్, కర్కనాగరాజు, అన్వర్, కూతాడి కృష్ణ, భాగ్య, మంజుల, నీలవేణి, షాబొద్దీన్ కార్మికులు పాల్గొన్నారు.



ఆకట్టుకుంటున్న'కళాసిల్క్స్' హస్తకళా ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బోరబండ చౌరస్తాలోని మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళాసిల్క్స్ హస్తకళా ప్రదర్శన నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్‌బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాలన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను కట్టిపడేస్తున్నాయి. దేశావ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ హస్తకళా ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని, మరో వారం రోజుల్లో ప్రదర్శన ముగియనుందని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.

డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లుతున్నా సమస్యను పట్టించుకోరా అని జలమండలి అధికారులను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ మేరకు సొసైటీ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డితో కలిసి ఆయన సోమవారం వసంతనగర్‌లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏ గల్లీ చూసినా మురుగు మ్యాన్‌హోల్స్ నుంచి పొంగుతుండటాన్ని గమనించారు. డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. తక్షణమే మ్యాన్‌హోల్స్ ఓపెన్ చేసి చెత్తాచెదారం తొలగించి సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ ఫోన్లో ఆదేశించారు.



డ్రైనేజీ సమస్య గురించి జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని వినతి

అల్లాపూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ న్యూ అల్లాపూర్ కాలనీ 60 ఫీట్ల రోడ్డులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ వర్షాల కారణంగా ప్రమాదకరంగా తయారైందని, ఈ ప్రాంతం నుంచి దాన్ని తరలించాలని స్థానికులు కోరారు. సోమవారం కార్పొరేటర్ సబీహా బేగంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొన్నాళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎర్తింగ్ సరిగ్గా లేదన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన కార్పొరేటర్.. విద్యుత్ శాఖ ఏ.ఈ.రాకేష్ గౌడ్‌తో చర్చించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.



కార్పొరేటర్ సబీహా బేగానికి వినతిపత్రం అందిస్తున్న న్యూ అల్లాపూర్ ప్రతినిధి

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

● జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

● ఘనంగా ఓరియెంటేషన్ కార్యక్రమం



ఓరియెంటేషన్‌ను ప్రారంభిస్తున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, వేదికపై రిజిస్ట్రార్, రెక్టార్, ప్రిన్సిపాల్ తదితరులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): లక్ష్యాలను ఎంచుకొని అందుకనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను కొనసాగించాలని బీటెక్ ఫస్టియర్ విద్యార్థులకు జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ద్వారా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్స్, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు, టెక్నికల్ రైటింగ్ వంటి అభ్యాస నమూనాకు అనుగుణంగా మారాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 4 ఏళ్ల తర్వాత ఉద్యోగాల కోసం వెతుకులాట కంటే, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలని ఆకాక్షించారు. సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేలా, డిమాండ్ ఆధారిత పరిశోధనలు నిర్వహించాలని ప్రోత్సహించారు.

యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూ కుటుంబంలోకి కొత్తగా ప్రవేశించిన విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని పర్యవేక్షించాలని కోరారు. యూనివర్సిటీ ప్రతిష్ట పెరిగితే లబ్ధిదారులు విద్యార్థులేనని, దిగజార్చుకుంటే నష్టపోయేదీ వారేనని స్పష్టం చేశారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాల్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆచార్యుల నుంచి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కెరీర్‌కు జేఎన్‌టీయూ గేట్‌వే లాంటిదని చెప్పారు. క్రియేటివిటీ, క్రిటికల్ థింకింగ్, కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను ఉపయోగించుకొని కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ పార్వతి, విభాగాధిపతులు సత్యనారాయణ, జనార్దన్, సైదా నాయక్, మాధవీకుమారి, నాగశారద, సుప్రీతి, నాగ సుజాత, విద్య, రమణయ్య, సావిత్ర, ఫణిశ్రీ, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ

- రోడ్లపై పేరుకుపోతున్న చెత్తకుప్పలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు

గచ్చిబౌలి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ, చెత్త తరలింపులో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులపై చెత్తకుప్పలు పెద్ద ఎత్తున కనిపిస్తున్నాయి. వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చెత్త వర్షం నీటికి కొట్టుకుని రోడ్లపైకి వస్తుందని వాహనదారులు చెబుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా చెత్త తరలింపు అంశాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్మికులు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను రహదారులపైనే వేస్తున్నారు. అయితే ఇలా వేసిన చెత్తను రెండు మూడు రోజుల్లో అక్కడి నుంచి తరలించాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయని, పరిస్థితి ఇలానే ఉంటే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లింగంపల్లి, తారానగర్, గోపీనగర్, నెహ్రూనగర్, ఆదర్శనగర్, బాపూనగర్, పాపిరెడ్డికాలనీ, వెంకటరెడ్డి కాలనీ, డోయాన్స్ కాలనీ, సుదర్శన్‌నగర్, కొండాపూర్, మసీదుబండ హఫీజ్‌పేట,ప్రేమ్‌నగర్, అంజయ్యనగర్, గచ్చిబౌలి పాత గ్రామం తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి.


లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త


తారానగర్ ప్రధాన రహదారిలో..


పాత ముంబై రోడ్డులో రాఘవరెడ్డి గార్డెన్స్ వద్ద పేరుకుపోయిన చెత్త

వర్షాల వల్లే జాప్యం

గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చెత్త తరలింపులో జాప్యం జరుగుతోంది. శేరిలింగంపల్లిలో ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుంది. అయినప్పటికీ కొందరు రోడ్లపై వేస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో సిబ్బంది పర్యటించి చెత్త కుప్పలను తరలించేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీకాంత్ రెడ్డి, ఏఎంహెచ్ఓ, శేరిలింగంపల్లి సర్కిల్

అధికారులు పట్టించుకోవడం లేదు

బస్తీల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదు. అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి స్పందన ఉండదు. ఇంటింటికి వచ్చి చెత్త తీసుకెళ్లే కార్మికులు మూడు నాలుగు రోజులకు ఒకసారి వస్తున్నారు. దీంతో ప్రజలు తమ ఇళ్లలో పేరుకుపోతున్న చెత్తను తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్లపై వేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోతున్న చెత్తను తరలించాలి.

- యాదాగౌడ్, గోపీనగర్


నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, హైడ్రా అధికారులు

వీలైనంత త్వరగా నాలా సమస్యను పరిష్కరిస్తాం

హైదర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ రామ్‌నరేష్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 1లో భారీ వర్షాలకు నాలా పూడుకుపోయి నిత్యం నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన సోమవారం హైడ్రా అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నాలా పూడుకుపోయి నీరు నిలబడుతుందని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తినా తనను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సూపర్‌వైజర్ గురు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో అసోసియేషన్ సభ్యులు

కాలనీ అభివృద్ధికి కృషి చేయండి

హైదర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ వెంకటేశ్వర్‌నగర్ 35బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ.. కాలనీవాసులకు అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో నూతన అసోసియేషన్ సలహాదారులు రాములుసాగర్, రామ్‌సాగర్, నర్సింగ్‌రావు, సత్యనారాయణ, అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి అనిల్, సొసైటీ మెంబర్లు పాల్గొన్నారు.

24న బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశం

రాయదుర్గం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మియాపూర్ నరేన్‌గార్డెన్స్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశానికి ముందుగా సన్నాహక సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు మియాపూర్ ఆల్విన్ ఎక్స్‌రోడ్డులోని అతిథి బాంక్వెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి


మహిపాల్‌రెడ్డి

గచ్చిబౌలి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేరిలింగంపల్లికి చెందిన మహిపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరితో కలిసి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరస్తామని ఆయన పేర్కొన్నారు.


బురదమయంగా మారిన పాపిరెడ్డికాలనీ-కొండాపూర్ రహదారి

బురదమయంగా రహదారి

గచ్చిబౌలి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రధాన, అంతర్గత రహదారులు చిత్తడిగా మారి బురదమయంగా మారాయి. పాపిరెడ్డి కాలనీ నుంచి కొండాపూర్‌కు వెళ్లే రహదారిలో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ రోడ్డును సీసీరోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.


రాజేంద్రపాల్ గౌతమ్‌తో వివేకానందనగర్ డివిజన్ నాయకులు

రాజేంద్రపాల్ గౌతమ్‌ను కలిసిన వివేకానందనగర్ కాంగ్రెస్ నాయకులు

హైదర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్‌గౌతమ్‌ను వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి, సంజీవరావు, కొమ్ము బాబు న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ఎస్సీ వర్గాల అభివృద్ధి, రాబోయే ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్లు యాదగిరి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మార్గదర్శకత్వంలో కార్యకర్తల కృషితో పార్టీ మరింత బలపడుతుందని ఆయన అన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత


గుంతలు పూడుస్తున్న సిబ్బంది

హైటెక్ సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కూడలి నుంచి సైబర్ టవర్స్‌కు వెళ్లే మార్గంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రహదారులు గుంతలమయంగా మారాయి. సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11.30 వరకు వాహనాలు ఈ మార్గంలో నత్తనడక నడిచాయి. దీంతో ఐటీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై గుంతలు ఏర్పడిన కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో గమనించిన ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. భాగ్యనగర్ కాలనీ వద్ద రోడ్డుకు మరమ్మతులు చేశారు.


ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


అమ్మవారికి సమర్పించేందుకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

వైభవంగా బోనాల వేడుకలు

- ఎంఐజీకాలనీ పోచమ్మ ఆలయంలో అంబరాన్నంటిన సంబరాలు
- భారీగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

భెల్‌కాలనీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలు, తొట్టెల ఊరేగింపు నడుమ బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల ఉత్సవాలు అంబరాన్నంటాయి. వేలాది మంది మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజుల క్రితం ప్రారంభమైన వేడుకలు ఆదివారం ఘటాల ఊరేగింపుతో ముగిశాయి. సింహ వాహనంపై ఏర్పాటు చేసిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి పఠాన్ని ఏర్పాటు చేసి పోతరాజుల విన్యాసాల నడుమ ఊరేగించారు. దేవాలయ వ్యవస్థాపక చైర్మన్, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, వీరేశంగౌడ్, సత్యనారాయణరెడ్డి, భాస్కర్, సంపత్, సురేందర్, సత్యనారాయణ, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీలోని ఫోర్త్‌ఫేజ్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ తల్లి దేవాలయం వరకు తొట్టెల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

అన్ని మతాలకు సమప్రాధాన్యం: ఎమ్మెల్యే

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలో వేడుకలు జరుపుకునే ఆలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అన్ని మతాల వారికి సమాన ప్రాధాన్యత నిస్తూ ఆయా మతాల వారు వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): లక్ష్యాలను ఎంచుకొని అందుకనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను కొనసాగించాలని బీటెక్ ఫస్టియర్ విద్యార్థులకు జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ద్వారా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు, టెక్నికల్ రైటింగ్ వంటి అభ్యాస నమూనాకు అనుగుణంగా మారాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 4 ఏళ్ల తర్వాత ఉద్యోగాల కోసం వెతుకులాట కంటే, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలని ఆకాక్షించారు.


ఓరియెంటేషన్‌ను ప్రారంభిస్తున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేలా, డిమాండ్ ఆధారిత పరిశోధనలు నిర్వహించాలని ప్రోత్సహించారు.

యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూ కుటుంబంలోకి కొత్తగా ప్రవేశించిన విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని పర్యవేక్షించాలని కోరారు. యూనివర్సిటీ ప్రతిష్ఠ పెరిగితే లబ్ధిదారులు విద్యార్థులేనని, దిగజార్చుకుంటే నష్టపోయేదీ వారేనన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాల్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆచార్యుల నుంచి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కెరీర్‌కు జేఎన్‌టీయూ గేట్‌వే లాంటిదని చెప్పారు. క్రియేటివిటీ, క్రిటికల్ థింకింగ్, కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను ఉపయోగించుకొని కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ పార్వతి, విభాగాధిపతులు సత్యనారాయణ, జనార్దన్, సైదానాయక్, మాధవీకుమారి, నాగశారద, సుప్రీతి, నాగసుజాత, విద్య, పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ కాలనీలోని ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, చంద్రారెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.


ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిప్యూటీ కమిషనర్ శశిరేఖ

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, దీంతో ప్రభుత్వ ఖజానాకు గండిపడటమే కాకుండా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు కాలనీలవాసులు వాపోతున్నారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కొండాపూర్ శ్రీరాంనగర్, అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, అనుమతులకు మించి భవనాలు నిర్మిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పాపిరెడ్డికాలనీ, రైల్వేవిహార్, నేతాజీనగర్ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అధికారులను ఆదేశించారు.

అత్తింటి వేధింపులతో గృహిణి ఆత్మహత్య

చందానగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపన్‌పల్లికి చెందిన జి.రాజు సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. అతడికి కావ్య అలియాస్ మానస(29)తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అప్పటి నుంచి అదనపు కట్నం కోసం అత్తమామలు, భర్త నిత్యం వేధింపులకు గురిచేసేవారు. ఈ క్రమంలో కావ్య ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతిచెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

హైటెక్ సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆటో డ్రైవర్ కుటుంబాన్ని తోటి ఆటో డ్రైవర్లు ఆదుకోవడం అభినందనీయమని మాదాపూర్ పీఎస్ ఎస్ఐ బాలరామ్ అన్నారు. ఈ నెల 13న ఖమ్మంలో ఆటో డ్రైవర్ నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై మాదాపూర్‌కు చెందిన మేలుకో ఆటో డ్రైవర్స్ అనే వాట్సాప్ గ్రూప్ సభ్యులు స్పందించి మృతుడి కుటుంబానికి రూ.60 వేల సహాయాన్ని ప్రకటించారు. ఆదివారం రాత్రి హైటెక్స్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ బాలరామ్ మృతుడి తల్లి నర్సమ్మకు నగదు అందజేశారు. ఎస్ఐ సైతం కొంత నగదును ఆమెకు అందజేశారు. శివప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎస్ఐ మనోహర్, పీసీ మహేందర్, ఆటో డ్రైవర్లు వెంకట్, మదన్, జైపాల్, గోపాల్, రాకేష్, నరేష్ రెడ్డి, వెంకట్, నాయక్ తదిరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

మియాపూర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మొట్టమొదటి బహుజన వీరుడు, అయిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆల్విన్ క్రాస్‌రోడ్స్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానమన్నారు. సమాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటతో పాటు గోల్కొండ కోటను కొల్లగొట్టిన పాపన్న జీవితం అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్, యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, నాయకులు కరుణాకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీరత్వానికి ప్రతీక పాపన్నగౌడ్..


హైదర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన పాపన్న వీరగాథను స్మరించుకోవాలన్నారు. నాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, ఆంజనేయప్రసాద్‌గౌడ్, రాందాస్‌గౌడ్, పోశెట్టిగౌడ్, బ్రహ్మానందగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లిలో..

పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి తూర్పు కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, నాగరాజు, బాలరాజ్, వినయ్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, సత్తిగౌడ్, స్వరూపగౌడ్ పాల్గొన్నారు.


సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గౌడ సంఘాల నాయకులు


పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు



కులాంతర వివాహం చేసుకున్న నూతన దంపతులతో సంఘనాయకులు

కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

షాపూర్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కులాంతర మతాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం గాజులరామారం చిత్తారమ్మ దేవాలయంలో కులాంతర వివాహ వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాగిల్లాపూర్‌లో నివసించే మొగులప్ప (22) ఎస్సీ మాలకు చెందిన అతనితో అనూష ముదిరాజ్ ఇద్దరు ప్రేమించుకున్నారు. ఇద్దరు ఇష్టపడడంతో వివాహం చేసుకోవాలనుకున్నారు. ఇందుకోసం బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, ఎమ్మార్పీఎస్ తిరుపతి నరహరిని సంప్రదించారు. వారు స్పందించడంతో రెండు కుటుంబాలతో మాట్లాడి వివాహం జరిపించారు. ఈవిషయం మేడ్చల్ ఏసీపీ సీహెచ్ శంకర్‌రెడ్డి, సూరారం పీఎస్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్‌కృష్ణకు సమాచారం తెలియడంతో వారు పుస్తెలు, మట్టెలు, దుస్తులు అందించారు. వివాహానికి దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో దళిత సంఘం జాతీయ అధ్యక్షుడు బూదాల అమర్‌బాబు, అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షుడు అవిజే జేమ్స్, ప్రజా కళాకారులు శంకర్, రాహుల్, నరహరి, తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.



సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీని బాధితుడికి అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపేట్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ నివాసి సంజీవ కుమార్ కొన్ని రోజులుగా అనారోగ్యం బారినపడి ఎంఎన్‌జె ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ హన్మంత్‌రెడ్డిని ఆశ్రయించారు. మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా రూ. 5 లక్షల సీఎం ఫండ్‌ను మంజూరీ చేయించి.. బాచుపల్లిలో ఆయన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సంజీవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న శ్రీశైలంగౌడ్

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు కొండంత అండ : కూన

షాపూర్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు లక్షా యాభైవేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో వారికి చెక్కులను అందజేశారు. ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొన్న ఆసిం బేగం, నునవత్ శంకర్, నునవత్, లక్ష్మణ్‌నాయక్‌కు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలు సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుద్ధవిహార్ పార్కును అభివృద్ధి చేయండి



జోనల్ కమిషనర్‌కు విన్న వించుకున్న షిర్డీహిల్స్ వాసులు

జీడిమెట్ల, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట షిర్డిహిల్స్‌లో ఏర్పాటు చేసిన బుద్ధవిహార్ పార్కును ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అందచేశారు.

దాదాపు అరఎకరాకు పైగా ఉన్న స్థలాన్ని గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులు బుద్ధవిహార్ పార్కుగా ఏర్పాటు చేశారని, దీనిలో ఇప్పటికే అంబేడ్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలు, మహాత్మాజ్యోతిరావ్‌పూలే విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. కాంపౌండ్‌వాల్ నిర్మించి గేటు ఏర్పాటు చేసిన స్థలంలో కొన్ని అసాంఘిక శక్తులు చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, తక్షణమే ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.



బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు



గాజులరామారంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో..



రంగారెడ్డినగర్‌లోని బీజేపీ కార్యాలయంలో...

సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

పేట్‌బషీరాబాద్, జీడిమెట్ల, నిజాంపేట్, గాజులరామారం, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయిపాపన్న అని సుభాష్‌నగర్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ తెలుగుతల్లినగర్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. పేట్‌బషీరాబాద్, రంగారెడ్డినగర్ డివిజన్‌లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మణికంఠ, భాను చందర్ పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకలో ఇంద్రకంటి శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రంజిత్‌గౌడ్, అంజయ్యగౌడ్, నాగరాజుగౌడ్, వెంకటేశ్వరగౌడ్, జనార్ధన్‌గౌడ్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. గాజులరామారంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి సంఘం అధ్యక్షుడు కూన అంతయ్య, రాఘవేంద్రగౌడ్, వెంకటేష్‌గౌడ్, హరిబాబు , తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



తెలుగుతల్లినగర్‌లో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

'ప్రజావాణి'లో ఫిర్యాదుల వెల్లువ



ఏఎంసీ కృష్ణకు ఫిర్యాదు చేస్తున్న వెన్నెలగడ్డ వాసులు



సుభాష్‌నగర్‌లో స్టీల్ బ్రిడ్జి పనులకోసం వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ శ్రేణులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి మంచి స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో ఇంజినీరింగ్ విభాగానికి 4, పారిశుధ్యం, రెవెన్యూ విభాగాలకు ఒక్కొక్కటి, టౌన్ ప్లానింగ్ విభాగానికి 2 మొత్తం 8 దరఖాస్తులు వచ్చినట్లు ఏఎంసీ కృష్ణ తెలిపారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు 3, పారిశుధ్యం విభాగానికి 2, విద్యుత్, యూబీడీ విభాగాలకు ఒక్కో దరఖాస్తు వచ్చిందని ఇన్‌చార్జి అధికారి నర్సింగరావు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరలోనే పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలిపారు. సుభాష్‌నగర్ డివిజన్ పైప్‌లైన్ రోడ్డులో మంజూరైన స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయించాలని, బ్రిడ్జి నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని బీజేపీ నాయకులు ఆకుల సతీష్, జయశంకర్‌గౌడ్, పులి బలరాం అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

'జలమండలి'లో 11 ఫిర్యాదులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీలోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో పలు కాలనీల ప్రజలు 11 ఫిర్యాదులను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జలమండలి కార్యాలయం పరిధిలో నీరు రావడం లేదని, బిల్లులు మాత్రం ఎక్కువగా వస్తున్నాయని, బోరింగ్‌కు మరమ్మతులు చేపట్టాలని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు, ప్రజలు జీఎం మాధవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఆరు అంతస్తుల భవనం పరిశీలన

షాపూర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతులు లేకుండా ఆరు అంతస్తుల భవనం నిర్మించడం, ఇది చుట్టుపక్కల వారికి ఇబ్బందిగా మారడంతో వారి ఫిర్యాదుమేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులు భవనాన్ని పరిశీలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్ హెచ్‌ఎంటీ సొసైటీ ప్లాట్ నంబర్ 68లో సొసైటీ ఏర్పడినపుడు నిర్మించిన పాతభవనంపై జీహెచ్‌ఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ఏకంగా ఆరు అంతస్తుల భవనం నిర్మించారు. దీనికి పగుళ్లు ఏర్పడి గోడల నుంచి నీరుకారుతూ పక్కింటివారికి ఇబ్బందిగా మారడంతో వారు పలు మార్లు అన్ని శాఖల అధికారులకు విన్నవించుకున్నారు. అయితే పక్కింటికి చెందిన సురేందర్‌రెడ్డి ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు విజిట్‌చేసి స్వయంగా పరిశీలించారు. ఈ భవన నిర్మాణం సమయంలోనే అప్పటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కృష్ణబాబు బిల్డింగ్‌కి ఎటువంటి పర్మిషన్ లేదని, అప్పుడు సెల్లార్ నిర్మాణాన్ని నిలిపివేశారని తెలిపారు. అయితే అతను ట్రాన్స్‌ఫర్ అయిన తరువాత సదరు బిల్డింగ్ ఓనర్ ఏకంగా ఐదు అంతస్తుల భవనం నిర్మించినట్లు సురేందర్‌రెడ్డి ఫిర్యాదులో తెలిపాడు. పాత భవనం కావడంతో పగుళ్లు ఏర్పడి, డ్రైనేజీ లీకవడం, గోడల పెచ్చులు ఊడడం, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చుట్టుపక్కల జనం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకీడుస్తున్నారు.



వివాదంగా మారిన బిల్డింగ్‌ను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

పింఛన్ల పెంపు హామీని అమలు చేయాలి: మంద కృష్ణమాదిగ

సరూర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ అన్నారు. పింఛన్ల పెంపు డిమాండ్‌తో సెప్టెంబరు 9న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభపై చర్చించే నిమిత్తం ఆదివారం రాత్రి బడంగ్‌పేట్‌లోని పీఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, వితంతు పింఛన్లను పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచి అధికారం చేపట్టిన తర్వాత సదరు హామీని విస్మరించిందని ఆయన విమర్శించారు. ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న ఎమ్మార్పీఎస్.. పింఛన్ల పెంపు అంశంపై సైతం ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని మేల్కొలపడానికి గాను సెప్టెంబరు 9న పెరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరావాలని మంద కృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాబుమాదిగ, రవిమాదిగ, కృష్ణమాదిగ, అమ్రేశ్‌మాదిగ, ఇందిరమాదిగ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ



నిరసన తెలియజేస్తున్న యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

షాపూర్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా నాయకులు ఖుషి, సాయి, సంతు, కిరణ్ పాల్గొన్నారు.



రోడ్డు కింద కొట్టుకు పోయిన మట్టి

కుంగిన మట్టితో ప్రమాదం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సెంట్రల్ పార్కు నుంచి ఫేజ్ జూనియర్ కాలేజీకి ఎదురుగా రోడ్డుకింద మట్టి కుంగిపోయింది. గతంలో ఈ ప్రాంతంలో బావి ఉండేదని, ఆ బావిలో మట్టి పోసి, స్థల యజమానులు విక్రయించారని దీంతో వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రహదారి కింద మట్టి కిందికి దిగిపోతుంది. దీంతో నడిచే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడవచ్చునని పలువురు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు.



రెవెన్యూ విభాగంలో అధికారి లేకున్నా వెలుగుతున్న లైట్లు

పొదుపు సూక్తులు ప్రజలకేనా..!

కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది విద్యుత్‌ను వృథా చేస్తున్నారు. క్యాబిన్‌లలో అధికారులెవరూ లేకున్నా.. ఫ్యాన్‌లు గిరగిరా తిరుగుతుంటాయి.. లైట్లు వెలుగుతుంటాయి. ఏ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా విద్యుత్‌ను పొదుపుగా వాడుదాం..అవసరం ఉన్నప్పుడే లైట్లను, ఫ్యాన్‌లను వేసుకుందాం.. అంటూ సూచించే సూక్తులు ప్రజలకు మాత్రమేనా.. అధికారులకు వర్తించవా..? అంటూ కార్యాలయానికి పనుల కోసం వచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



ఓ క్యాబిన్‌లో తిరుగుతున్న ఫ్యాన్, వెలుగుతున్న లైట్



ప్రగతినగర్ ప్రధాన రోడ్డులో పారుతున్న వర్షపు నీరు



ఇళ్ల మధ్యలో నిలిచిన డ్రైనేజీ నీరు



ఎన్టీఆర్ పార్కు రోడ్డులో నిలిచిన నీరు



పేట్‌బషీరాబాద్‌లో రహదారిలో నిలిచిన వర్షపు నీరు

వాన నీటితో ఇక్కట్లు..!

- ప్రగతినగర్, బాచుపల్లి రోడ్లలో పేరుకు పోయిన నీరు
- పలు చోట్ల ఇళ్లలోకి చేరిన వర్షం నీరు

నిజాంపేట్, దుండిగల్, పేట్‌బషీరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రగతినగర్, బాచుపల్లి, దుండిగల్ రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లుతోంది. దీంతో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీని ఎప్పటి కప్పుడు మున్సిపల్ సిబ్బంది క్లీన్ చేస్తూనే ఉన్నా.. ఇళ్ల మధ్యలో, రోడ్డుపై మోకాలు లోతు నీరు చేరింది. అక్కడక్కడ రోడ్లు గుంతల మయంగా మారాయి. ప్రధాన రోడ్డు పక్కన పేరుకు పోయిన బురద మట్టి, బాచుపల్లి సిగ్నల్ వద్ద వరద తాకిడికి భూమిలో డ్రైనేజీ పైప్‌లైన్‌ల మీద మట్టి కొట్టుకు పోయి ప్రమాదకరంగా మారింది. ఇలాంటి సమస్యలతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లిలో సమస్యలు తాండవిస్తున్నాయి.

జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్‌లో వర్షాధారపు బాక్సు నాలాను నిర్మించారు. ఈ నాలాపై వేసిన కప్పులు పగిలి పోవడం, దాంట్లో చెత్తా, చెదారం పేరుక పోయింది. దీంతో నాలాలో ప్రవహించాల్సిన వర్షపు నీరు నాలాపై వేసిన బిల్లుల మధ్యలో నుంచి నీరు బయటకు వచ్చి పిస్తా హౌజ్ సమీపంలోని చౌరస్తాలో మడుగును తలపిస్తుంది.

ప్రమాదంలో కేవీఆర్ కాలనీ

దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామంలోని చెరువులన్నీ నిండిపోయా యి. ప్రస్తుతం చిన్నం చెరువు నిండి అలుగు పారుతుంది. నీటి ప్రవాహంతో చెరువు కట్ట కూడా తెగే ప్రమాదం ఏర్పడింది. దీం తో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ఈ విషయ మై స్థానికులు కొందరు ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయినా అధికారులు స్పందించక పోవడంతో సమస్య మరింత జఠిలంగా మారి ఇళ్లల్లోకి వర్షం నీరు చేరింది గతంలో కురిసిన భారీ వర్షాలకు రెవెన్యూ, మున్సిపల్, హైడ్రా అధికారులు పర్యవేక్షించారు. కేవీఆర్ కాలనీ కింది భాగం మొత్తం ఉన్న ఇళ్ల లోకి నీరు చేరి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.



మల్లంపేట్‌లో ఇళ్లలోకి చేరిన నీరు



పీఎస్ఆర్ కళాశాల ముందు ప్రధాన రోడ్డులో నిలిచిన నీరు



మల్లంపేట్ కేవీఆర్ కాలనీలో పారుతున్న వరద నీరు